కర్నూలు | నంద్యాల
వార్త
5 డిసెంబర్ , 2023 మంగళవారం పేజీలు 4

# కేంద్రంలో మూడవ సారి బిజెపి అధికారంలోకి వస్తుంది..

**కర్నూలు విద్య , డిసెంబరు 4, ప్రభాతవార్తః**

మధ్యప్రదేశ్, చత్తీష్ఘడ్, రాజస్థాన్ రాష్ట్రాల్లో బిజెపి ఘన విజయం సాధించడంతో కర్నూలు జిల్లాలో బిజెపి నాయకులు సంబరాల అంబరాన్ని అంటాయి. ఈసందర ్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో మూడవసారి బిజెపి అధికారంలోకి వస్తుందని జోష్యం చెప్పారు. తెలంగాణలో సైతం బిజెపి 8 స్థానాల్లో గెలవడంతో వారు కొండారెడ్డి బురుజు, రాజ్విహార్ కూడలి వద్ద బానసంచా కాల్చి మిఠాయిలు పంచుకొని సంబరాలు చేసుకున్నారు. 2024 ఎన్నికల్లో ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వంలో ముచ్చటగా మూడవసారి అధికారంలోకి వస్తామని బిజెపి రాష్ట్ర నాయకులు నగరూరు రాఘవేంద్ర తెలిపారు. తెలంగాణలోని కామారెడ్డి నియోజకవర్గంలో కేసిఆర్, రేవంత్రెడ్డిలపై బిజెపి అభ్యర్థి గెలువడం వారు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు మురళినాయుడు, ఓబిసి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.



## తేదేపా అధికారంలోకి వస్తే.. ఆరు గ్యారెంటీలతో భరోసా..!

**కొలిమిగుండ్ల,డిసెంబర్4, ప్రభాతవార్త:**

వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారం చేపడితే ఆరు గ్యారెంటీలతో ప్రజల భవిష్యత్తుకు భరోసా కల్పించనున్నట్లు మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్రెడ్డి పేర్కొన్నారు. సోమవారం కొలిమిగుండ్ల మండలంలోని తుమ్మలపెంట గ్రామంలో అల్ట్రాటెక్ లేబర్ కాలనీ ఆయన బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా పర్యటించారు. టీడీపీ రా ష్ట్ర కార్యదర్శి నంద్యాల రామేశ్వరరెడ్డి, మండల టీడీపీ అధ్యక్షులు మూలె రామేశ్వరరెడ్డిల ఆధ్వర్యంలో ఆయా కాలనీల్లో ఇంటింటికి తిరిగి తెదేపా గ్యారెంటీల పై మహిళలకు వివరించారు. అమ్మఒడి, చేయూత తదితర పథకాల పేరుతో ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి మహిళలను మోసం చేస్తున్నారని విమర్శించారు. ఎన్నికల ముందు 45ఏళ్లకే పింఛన్ ఇస్తానని చెప్పిన జగన్ గద్దెనెక్కిన తరువాత హామీని విస్మరించారని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో తేదేపాను గెలిపిస్తే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, అమ్మకు వందనం తదితర సూపర్సిక్స్ పథకాలతో పేద ప్రజలను ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తేదేపా నాయకులు కళ్యాణ్రెడ్డి, లక్ష్మినారాయణరెడ్డి, అమర్నాథరెడ్డి, పరమేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ ఫలితాలతో.. వైసిపిలో అంతర్మథనం..!

- గెలుపులో అభయహస్తం..
- గెలుపుధీమాలో తెలుగుదేశం..

తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి భారీ విజయాన్ని అందించిన విషయం రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలకు తెలిసిన విషయమే ఎన్నికల సమయంలో వైసిపి నేతలు వైకాపా సోషల్ మీడియా విభాగాలు బిఆర్ఎస్ పార్టీకే తెలంగాణ ప్రజలు,ఆంధ్ర సెట్లీస్ ఓటు వేయాలని సోషల్ మాధ్యమాల ద్వారా ప్రచారం చేసినా ఓటమి పాలు కావడంతో తెలంగాణ ఫలితాలు మరో 3,4 మాసాల్లో జరగబోతున్న ఆంధ్ర ఎన్నికలపై ప్రభావం చూపుతాయని వైసిపి నేతల్లో అంతర్మథనం మొదలైనట్లు తెలుస్తుంది. దశాబ్దకాలంగా బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన రోజు నుంచి ఎన్నో సంక్షేమ పథకాలు,మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలు,పరిశ్రమలు,ప్రాజెక్టులు చేపట్టాము,దేశవ్యాప్తంగా రైతులను రాజుగా చేసిన ప్రభుత్వం మా తెలంగాణ ప్రభుత్వమే అంటూ ఏడాదికి రైతులకు ఎటువంటి ఆంక్షలు లేకుండ ఎన్ని వందల ఎకరాలు ఉన్నా ఎకరాకు రూ.10వేలు చొప్పున రైతులకు అందించిన ఘనత బిఆర్ఎస్ పార్టీకే దక్కింది. అంతటి బలమైన పార్టీనే ప్రజా వ్యతిరేకత సునామీలో కొట్టుకుపోయి ఓటమిపాలు కావడంతో వైకాపా నేతల గుండెల్లో రైళ్లు పరుగెత్తుతున్నా యనడంలో సందేహం లేదు.



**ఆదోని,డిసెంబరు 4, ప్రభాతవార్త :**

ఆంధ్ర పట్టణ,గ్రామీణ ప్రాంతాలలో ఏ పనులు చేపట్టాలన్నా,ఏ అభివృద్ధి పనులు చేయాలన్నా కనీసం కోటి రూపాయల లోపల పనులు ఉన్నా ముఖ్యమంత్రి నుండి నిధులు విడుదల కానిదే పనులు జరగవు. ఒకవేళ పనులు జరిగినా కాంట్రాక్టర్లకు బిల్లులు పడవు అనేది విపక్ష పార్టీలు తరచూ ఆరోపణలు చేస్తుంటారు. దీనికి తోడు ఇసుక,రాష్ట్ర మద్యం పాలసీ విధానం ఇవే కాకుండ వైసిపి నేతలపై భూ ఆరోపణలు,ప్రశ్నిస్తే దాడులపై అనేక రకాల ప్రభుత్వ వ్యతిరేక ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. ఈ తరుణంలో నియోజకవర్గం వారిగా తీసుకుంటే నేతలు వైకాపా ప్రభుత్వం ఏర్పడక ముందు ఒక్క అవకాశం,ఒక్క అవకాశం అంటూ హామీలు,వరాలు కురిపించి నాలుగున్నరేళ్లగా అభివృద్ధిని గాలికి వదిలేసి కేవలం సంక్షేమ పథకాలకే పరిమితమయ్యారని రాష్ట్రవ్యాప్తంగా కోడైకూస్తుంది. అంతో ఇంతో అభివృద్ధి చేసిన బిఆర్ఎస్ పార్టీకే ఓటమి తప్పలేదంటే గెలిపించిన వైసిపి కార్యకర్తలను పట్టించుకోకుండ వదిలేసి,నాలుగున్నరేళ్లగా రాజధాని లేని అభివృద్ధికి నోచుకోని ఆంధ్రాగా పేరు తీసుకొచ్చిన వైసిపి ప్రభుత్వానికి ప్రజలు ఏ రకంగా తీర్పునిస్తారో వైసిపి నేతలు ఆత్మపరిశీలన చేసుకోవాలని తెలుగుతము ్మళ్లు తెలుపుతున్నారు. బిఆర్ఎస్ పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని వైసిపికి సహకరిస్తుంది. ఈ రెండు పార్టీల మద్య రహస్య సంబంధాలు ఉన్నాయని ఎంతోకాలంగా తెలుగు ప్రజలలో చర్చ జరుగుతున్న వేళ,బిఆర్ఎస్ పార్టీ ఓటమిపాలు కావడంతో ఏపిలో జరుగనున్న ఎన్నికలకు వైకాపా నేతల్లో అలజడి మొదలైనట్లు తెలుస్తుంది.

• వివరాలు 2లో

## మిచాంగ్ తుఫాన్పై.. అప్రమత్తగా ఉండండి

– కలెక్టరు మనజీర జిలాని

: సియం అదేశాలతో అప్రమత్తమైన 8జిల్లా యంత్రాంగం

**నంద్యాల,డిశంబరు 4,ప్రభాతవార్తప్రతినిధి**

మిచాంగ్ తుఫాన్ పై ముఖ్యమంత్రి అదేశాలను యుద్ధప్రాతిపదికన చేపట్టుతున్నట్టు కలెక్టరు మనజీరజిలానీ చెప్పారు. అలాగే అయా మండలాల తహాశాలుదారు సిబ్బంది నిత్యము అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మిచాంగ్ తుఫాన్ 8జిల్లాలను అతలాకుతలము చేస్తుందని ముఖ్యమంత్రి అయా జిల్లాల కలెక్టరుకుహెచ్చరికలు జారీ చేశారు. ఇందులోబాగంగా జిల్లాల యంత్రాంగము సర్వం సిద్ ్ధం చేయాలని సియం సూచించారు. ఈమేరకు అయాజిల్లా కలెక్టర్లు ఇప్పటి వరకు సుమారు లక్ష టన్నులు దాన్యము సేకరించారని చెప్పారు. అలాగే మరో 6.50 క్వింటాళ్ల దాన్యమును సురక్షిత ప్రాంతాలకు తరలించామని సియంకు వివరించామని కలెక్టరు చెప్పారు,అలాగే అత్యవసర ఖర్చుల కింద ప్రతి జిల్లాకు రూ 2కోట్లు నిదులు ముఖ్యమంత్రి సియం పంపారని చెప్పారు. ఖరీప్ పంటలు కాపాడుకో వడము ప్రదాన లక్ష్యమని కలెక్టరు యస్పిలు ప్రభుత్వ యంత్రాంగమంతా అప్రమత్తంగా ఉండాలని ఎలాంటి ప్రాణ నష్టము జరుగకూడదని సియం చెప్పారన్నారు. అలాగే

2లో




## ఆడుదాం ఆంధ్రాలో క్రీడాకారులు.. రిజిస్ట్రేషన్ చేసుకునేలా చర్యలు తీసుకోవాలి

-ఉపాధిహామి కింద నిర్ధేశించిన లక్ష్యం మేరకు పనులు కల్పించాలి
- జిల్లా కలెక్టరు,జేసి



**కర్నూలు న్యూసిటి, డిసెంబరు 4, ప్రభాతవార్తః**

ఆడుదాం ఆంధ్రాలో క్రీడాకారులు రిజిస్ట్రేషన్ చేసుకునేలా చర్యలు తీసుకోవాలని అన్ని మండలాల ఎంపిడిఓలను కలెక్టరు అదేశించారు. సోమవారం కలెక్టరు క్యాంపు కారా ్యలయం నుండి వివిధ ప్రభుత్వ అంశాలపై జిల్లాస్థాయి అధికారులు మరియు విడియోకాన్ఫరెన్స్ ద్వారా మండలస్థాయి అధికారులతో జిల్లా కలెక్టరు డా.జి.సృజన సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ ఆడుదాం ఆంధ్ర కర్నూలు అర్బన్, హాలహర్వి, కోడుమూరు, పెద్దకడబూరు, కోసిగి మండలాల్లో ప్లేయర్ రిజిస్ట్రేషన్లు చేయించడంలో చాల వెనకబడి ఉన్నారని సచివాలయ సిబ్బంది, వాలంటీర్ల ద్వారా క్రీడాకారులు రిజిస్ట్రేషన్ చేసుకునేలా చర్యలు తీసుకోవాలని మున్సి పల్ కమిషనర్లు, ఎంపిడిఓలను కలెక్టరు అదేశించారు. ఉపాధిహామి కింద నిర్ధేశించిన లక్ష్యం మేరకు పనులు కల్పించాలని కలెక్టరు ఎంపీడిఓలను అదేశించారు. హోలగుంద, పెద్దకడబూరు, కోసిగి, ఆలూరు, పత్తికొండ మండలాల్లో ప్రొగ్రేస్ తగ్గిందని పురోగతి సాధించేదిశగా చర్యలు తీసుకోవాలని సంబంధిత మండలాల ఎంపిడిఓలను, ఎపీఓలను కలెక్టరు అదేశించారు. అలాగే చెత్త సంపద తయారీ కేంద్రాల నిర్మాణాలను 15 రోజుల్లో పూర్తిచేయాలన్నారు. రీ సర్వేకు సంబంధించి విలేజ్ సర్వేయర్ విఆర్ఓ లాగిన్లో పెండింగ్లో ఉన్న డేటా ఎంట్రీ పనుల కోసం నిర్ధేశించిన సమయం కంటే ఎక్కువగా తీసుకకుంటున్నారని వెల్దుర్తి, కల్లూరు, పత్తికొండ తుగ్గలి, దేవనకొండ మండలాల తహాశీల్దార్లను కలెక్టరు ప్రశ్నించారు. జేసి నారపురెడ్డి మౌర్యా మాట్లాడుతూ రీసర్వే పనుల్లో పెండింగ్లో ఉన్న 24 వేల స్టోన్ ప్లాంటేషన్ పనులు త్వరితగతిన పూర్తిచేయాలని సంబంధిత డివిజనల్ అధికారులను జేసి అదేశించారు. ఈవిడియోకాన్ఫరెన్స్లో డిఆర్వో మధుసూధన్రావు, జిల్లా పరిషత్ సిఇఓ నాసర రెడ్డి, ద్వామా పిడి అమర్నాథ్రెడ్డి, ఇంచార్జీ హౌసింగ్ పిడి సిద్దలింగమూర్తి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల్లో తుఫాన్.. గుబులు..!

- ధాన్యాన్ని అరబెట్టేందుకు.. రైతన్నల తాపత్రయం



బంగాళఖాతంలో అల్పపీడనం ఏర్పడడంతో రైతుల్లో తుఫాన్ గుబులు పుట్టిస్తుంది. తుఫాన్ హెచ్చరిక నేపధ్యంతో అన్నదాత అందోళనతో కొట్టుమిట్టాడుతున్నారు. చివరి గింజలు చేతికి అందేసమయంలో తుఫాన్ గండం రైతులకు కునుకు లేకుండా చేస్తోంది. సోమవారం సాయంత్రం నుండి మండల వ్యాప్తంగా గాలులు, మోస్తారు వర్షం పడడంతో అన్నదాత గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తున్నాయి. మండలంలో ఖరీఫ్ పంట సగానికిపైగా ఇంకా పొలాల్లోనే ఉంది. ఈసమయంలో గాలివాన వస్తే కోత దశలో ఉన్న వరి నేలవాలే అవకాశం ఉంది. పైరుపడిపోతే వరికంకులు దెబ్బతింటాయి. కోసిన ధాన్యాన్ని కలాల్లో అరబోసిన రైతులు అదరాబాదరగా కుప్పలు వేసి తార్పిన్లతో ధాన్యాన్ని కాపాడుకునేందుకు నానా తిప్పలు పడుతున్నారు.

**బండిఆత్మకూరు, డిసెంబరు 4, ప్రభాతవార్తః**

కొంతమేర ధానా ్యన్ని సంచులకెత్తి సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. నిల్వ వసతి లేని రైతులు ధాన్యాన్ని పొలాల్లో, కలాల్లో అరబెట్టి గాలిలో దీపం పెట్టినట్లు చుస్తున్నారు. గత రెండు సంవత ్సరాల నుండి కూడ పంటలు సరిగా పండక ఈకారు పంట మీద రైతులు ఆశలు పెంచుకుంటే తుఫాన్ వారి ఆశల మీద నీళ్లుచల్లే అవకాశం ఉందని రైతన్నలు అందోళన వ్యక్తం చేస్తు న్నారు. మండలంలో ఈ ఏడాది వరిసాగు విస్తారంగా పండింది. మండలంలో వరిపంట కోతదశకు చేరుకుంది. ఇప్పటికే కొన్నిచోట్ల వరికోత కోసి కలాల్లో ధాన్యాన్ని వుంచగా కొన్నిచోట్ల వరికోతలు వాయిదా వేశారు. వరిచేతికి అందుతుందో లేదోనని అందోళన చెందుతు న్నారు. అధికమొత్తంలో పెట్టుబడులు పెట్టి వరిపంటను పండించామని పలువురు రైతులు అప్పులు చేసి పెట్టుబడి పెట్టారు. పంట చేతికి వచ్చే సమయంలో తుఫాన్



కారణంగా పంటలు ఎక్కడ దెబ్బతింటాయోనని అప్పుల ఊబిలో కూరుకుపోతామని అందోళన వ్యక్తం చేసు ్తన్నారు. మండల వ్యాప్తంగా 10 వేల ఎకరాలు వరిసాగు కోతకు సిద్దంగా ఉంది. సోమవారం రాత్రి గాలులతో కూడిన వర్షం మండల వ్యాప్తంగా కురుస్తుండడంతో రైతన్నల బాధర వర్ణణాతీం. మండల అధికారులు తుఫాన్ కారణంగా దెబ్బతిన్న వరిపంటను వ్యవసాయ అధికారులు అంచనా వేసి నష్టపరిహారం అందేవిధంగా చూడాలని రైతులు అధికారులను కోరారు.

## చట్టపరిధిలో న్యాయం చేస్తాం

: పోలీస్ స్పందనకు 90 ఫిర్యాదులు

**నంద్యాల క్రైం, డిసెంబరు 4, ప్రభాతవార్తః**



స్పందనకు వచ్చే ఫిర్యాదులు పునరావృతం కారాదని కేసులను విచారణ చేసి చట్టపరిధిలో న్యాయం చేస్తామని జిల్లా ఎస్పీ రఘువీర్రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రమైన ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ పోలీసస ్పందన కార్యక్రమాన్ని నిర్వహించారు. స్పందనకు జిల్లా నలుమూలల నుండి ఫిర్యాదులు అందాయి. సమస్యలు విన్న ఎస్పీ సంబంధిత అధికారులతో స్వయంగా మాట్లాడారు. తక్షణమే సమస్యలకు పరిష్కారం చూపాలని అదేశించారు. ఫిర్యాదులోని కొన్ని వివరాలు నంద్యాల మండలం నూనెపల్లెకు చెందిన వడ్డె వురుకుంద రైతు నగరం గ్రామ సర్వేనం.276/2లో నా భార్య లక్ష్మమ్మ పేరుమీద 13 సెంటస్థలం రిజిస్ట్రేషన్ చేయించారు. కానీ మాకంటే ముందుగా అదేస్థలాన్ని ప్లాట్లుగా చేసి అమ్మీ మమ్ములను మోసం చేశారని నాకు న్యాయం చేయాలని జిల్లా ఎస్పీకి లింగాల చంద్రశేఖర్ ఎస్పీకి ఫిర్యాదు చేశారు. నా వద్ద రూ.48 వేలు అన్నెం తిమ్మయ్య అప్పుగా తీసుకున్నారు. డబ్బులు అడిగిన ప్రతిసారి వారానికి ఇస్తాను, నెలకు ఇస్తానని బాండ్ టైం అయిపోయేవరకు కాలయాపన చేశారు. డబ్బులు ఇవ్వకుండా డబ్బులు ఇవ్వకుండా ఏమిచేస్తావో చేసుకోమని మోసం చేశారని నాకు న్యాయం చేయండని వెంకటేశ ్వరపురం గ్రామానికి వెంకటేశ్వర్లు ఎస్పీకి ఫిర్యాదు చేశారు. కర్నూలు టౌన్కు చెందిన విజయ్ అనే వ్యక్తి కర్నూలు జనరల్ అసుపత్రిలో నా భార్యకు ఉద్యోగం ఇప్పిస్తానని రూ.1.50 లక్షలు తీసుకొని ఉద్యోగ ం ఇప్పించకుండా డబ్బులు తిరిగి ఇవ్వకుండా మోసం చేశారని నంద్యాల విసి కాలనీకి చెందిన కె ప్రదీప్ జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు. ఈకార్యక్రమంలో ఎస్పీడిఎస్పీ జెవి సంతోష్, తాలూకా సిఐ దస్తగిరి బాబు, ఎస్పీ సిఐ సూర్యమౌలిలు ఉన్నారు.

## యాగంటిలో కార్తీక సోమవారం సందడి



**బనగానపల్లె, డిసెంబర్4, ప్రభాతవార్త:**

బనగానపల్లె మండలంలోని ప్రముఖ శైవక్షేత్రం యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు. కార్తీకమాసం మూడవ సోమవారం కావడంతో భక్తులు వేలాదిగా తరలివచ్చారు. యాగంటి పెద్దకోనేరులో పవిత్ర స్నానాలు ఆచరించి భక్తులు శ్రీ ఉమామహేశ్వర్లను దర్శించుకురి తరించిపోయారు. భక్తుల రద్దీగా అనుగుణంగా ఆలయ ఈవో బి.చంద్రశేఖర్రెడ్డి, ఆలయ పాలక మండలి చైర్మన్ తోట బుచ్చిరెడ్డి, అర్చకులు అభిషేకాలను ఉదయంకాలంలోనే ముగించి శ్రీస్వామివార్లకు అలంకరణ నిర్వహించి భక్తులకు లఘుదర్శనాలు కల్పించారు. భక్తుల దర్శనానికి ఇబ్బంది లేకుండా తగిన ఏర్పాట్లను ఈవో, చైర్మన్లు చేపట్టారు. భక్తులు శ్రీ ఉమామహేశ్వర స్వామి ఆలయం బసవన్న, క్షేత్రపాలకుడు వీరభద్రస్వామి...

2లో

## వేదావతి నుండి ఆస్పరికి తాగు,సాగునీరు అందించాలి

- రైతులకు ప్రభుత్వమే గిట్టుబాటు ధర కల్పించాలి
- రైతులకు అండగా బిసివై పార్టీ
- బిసివై పార్టీ జాతీయ అధ్యక్షుడు రామచంద్రయాదవ్

**ఆస్పరి,డిసెంబరు 4,ప్రభాతవార్త**

ఆలూరు నియోజకవర్గంలోని హగరి నదిపై నిర్మిస్తున్న వేదావతి ప్రాజెక్టును 8టిఎంసిలుగా నిర్మించి ఆస్పరి మండలానికి తాగు,సాగునీరు అందించాలని బిసివై పార్టీ జాతీయ అధ్యక్షుడు రామచంద్రయాదవ్ అన్నారు. సోమవారం మండల కేంద్రమైన ఆస్పరిలో స్థానిక కూరగాయల మార్కెట్లో టమోటా రైతులతో ముఖాముఖీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఆలూరు నియోజకవర్గం వెనుకబడిన ప్రాంతమని వర్షం వస్తేనే రైతులు పంటలు సాగు చేసుకోవాల్సి న పరిస్థితి ఉందన్నారు. వర్షాలు లేకపోతే ఎడారి ప్రాంతంగా ఏర్పడుతుందన్నారు. గత ప్రభుత్వాలు ఆస్పరి మండల కేంద్రంలో టమోటా జ్యూస్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేస్తామని హామీలు ఇచ్చారు తప్ప రైతుల కళ నెరవేరింది లేదన్నారు. ఆస్పరి మండలంలో రైతులు పడుతున్న కష్టాలను అడిగి తెలుసుకున్నారు. మండలంలోని వివిధ గ్రామాల్లో పనులు లేక ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్తున్నారన్నారు. వేదావతి ప్రాజెక్టు ద్వారా లిఫ్ట్ ఇరిగేషన్ ఏర్పాటు చేసి మండలానికి సాగునీరు అందిస్తే సస్యశామలంగా ఈ ప్రాంతం



ఏర్పడుతుందన్నారు. బిసివై పార్టీ ప్రజాసమస్యలపై రైతుల పక్షాన పోరాటం చేస్తుందని మా పార్టీకి సమస్యలే ఎజెండా అన్నారు. రాష్ట్రంలో రైతులు పడుతున్న కష్టాల కోసమే బిసివై పార్టీని స్థాపించామని తెలిపారు. కనుక రాబోవు ఎన్నికల్లో బిసివై పార్టీని ఆదరించాలన్నారు. ఈకార్యక్రమంలో బిసివై పార్టీ కర్నూలు సమన్వయ వారధి కంది వరుణ్కుమార్ యాదవ్, జెడి రంగస్వామి, అక్బర్ యాదవ్, గిడ్డయ్య యాదవ్, చిన్న పక్కీరప్ప, వెంకటరాముడు, పక్కీరప్ప యాదవ్, భాస్కర్, గిరిధర్, రాజనరేష్ యాదవ్, ఉసేనప్ప, రాష్ట్ర సమన్వయ సారథులు సుగుణమ్మ, కళావతి, కవిత తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులే రానున్న ఎన్నికల్లో.. జగన్ను సాగనంపుతారు

- బి టి నాయుడు

**కర్నూలు న్యూసిటి, డిసెంబరు 4, ప్రభాతవార్తః**

రానున్న ఎన్నికల్లో విద్యార్థులే ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్రెడ్డికి ఇంటికి సాగనంపు తారని కర్నూలు పార్లమెంటు టిడిపి అధ్యక్షులు, ఎమ్మెల్సీ బి టి నాయుడు పేర్కొన్నారు. సోమవారం తెలుగుదేశం పార్టీ అనుబంధ విద్యార్థి విభాగం తెలుగునాడు విద్యార్థి సమాఖ్య టిఎన్ఎస్ఎఫ్ కర్నూలు జిల్లా అధ్యక్షులు రామాంజ నేయులు అధ్వర్యంలో విద్యార్థి మేలుకో భవిష్యత్తు కాపాడుకో కార్యక్రమంలో భాగంగా కర్నూలు, నంద్యాల జిల్లాల టిడిపి అధ్యక్షులు బిటి నాయుడు, మల్లెల రాజశేఖర్ గౌడ్ టిఎన్ఎస్ఎఫ్ కర్నూలు జిల్లా అధ్యక్షులు రామాంజనేయులు, టిడిపి నాయకులు నాగేశ్వర్ యాదవ్, పుల్లయ్య యాదవ్, నరసింహులు యాదవ్ తదితర నాయకులు విద్యార్థులకు కరపత్రాలు అందజేసి జగన్మోహన్రెడ్డి తీసు కున్న విద్యా వ్యతిరేక నిర్ణయాలు విద్య వ్యతిరేక విధానాలు విద్య వ్యతిరేక జీఓల ద్వారా విద్యార్థులను నట్టేట ముంచిన వైకాపా ప్రభుత్వం గురించి ప్రజలకు వివరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని విద్యా వ్యవస్థను పాతాళానికి తొక్కిన ప్రభుత్వం వైకాపా ప్రభుత్వమని తీవ్రంగా విమర్శించారు. కేజి నుండి పిజి వరకు ఉచిత విద్య అందిస్తాని చెప్పి కంస మామగా తయారయ్యారని లక్షల మంది విద్యార్థులకు విద్యను దూరం చేస్తు వారి జీవితాలతో చెలగాటం అడుతున్నారని, ప్రతి యేటా ఉద్యోగ క్యాలెండర్ అని చెప్పి యువతను నట్టేట ముంచారని తెలిపారు. కార్యక్రమంలో బిసిసెల్ రాష్ట్ర కార్యదర్శి మహేష్గౌడ్, టిడిపి నగర అధ్యక్షులు నాగరాజు యాదవ్ యువ నాయకులు కిశోర్కుమార్, కుంపటి భరత్, షెక్షావలి, టిఎన్ఎస్ఎఫ్ నాయకులు బిటి రామచంద్రనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఫలితాలతో వైసిపిలో అంతర్మథనం..!

**(మొదటి పేజీ తరువాయి ) :**
ఈ క్రమంలో ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి చక్రం తిప్పిన రేవంత్‌రెడ్డి ఏపిలో వచ్చే ఎన్నికలకు తన రాజకీయ గురువు చంద్రబాబుకు తెలంగాణ ప్రజలు ఇచ్చిన తీర్పు,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రస్తుత ప్రభుత్వ మార్పు కోసం తనవంతుగా కృషి చేస్తారని తెలుస్తోంది. బాబు ఈ ఎన్నికల కోసం తెలంగాణ రాష్ట్రంలో పోటీ చేయకుండ విరమించుకున్నా తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు తాజా ఎన్నికల ఫలితాలపై ఆంధ్రాలో గెలుపు ధీమాలో ఉన్నారని చెప్పుకోవచ్చు. తన శిష్యుడు రేవంత్‌రెడ్డి హవా కొనసాగడం,బిఆర్ఎస్‌కు పరాజయం ఎదురు కావటం చంద్రబాబు వ్యూహంలో ఓ భాగమేనంటూ సోషల్ మీడియా వేదికగా తెలుగుతమ్ముళ్లు బహిరంగంగానే తెలుపుతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. ఆంధ్రాలో జరగనున్న ఎన్నికలకు రేవంత్‌రెడ్డి,బాబుకు గురుశిష్యుల బంధం చూపిస్తారని చర్చ జరుగుతుంది. రేవంత్‌రెడ్డికి రాజకీయ ఓనమాలు నేర్పించింది చంద్రబాబు అనేది తెలుగు ప్రజలందరికీ తెలుసు. ఇక తెలుగుదేశం పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి వచ్చిన రేవంత్‌రెడ్డి నాటి నుండి నేటివరకు ఎప్పుడు చంద్రబాబును విమర్శించలేదు. స్కిల్ కేసులో చంద్రబాబును అరెస్టు చేసిన క్రమంలో కూడా చంద్రబాబుకు మద్దతుగా రేవంత్‌రెడ్డి అనేకమార్లు వైసిపి ప్రభుత్వంపై వ్యాఖ్యలు చేసి తాను చంద్రబాబు మనిషినేననే రేవంత్‌రెడ్డి తన మాటల ద్వారా స్పష్టం చేశారు. తెలంగాణలో ఎన్నికల ఫలితాలు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని షాక్‌కు గురి చేయగా,టిడిపి అధినేత చంద్రబాబునాయుడుకు మాత్రం కొత్త ఉత్సాహాన్ని ఇచ్చినట్లుగా రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. మొత్తంగా చూసుకుంటే తెలంగాణ రాష్ట్రంలో పోటీకి కూడా టిడిపి అభ్యర్థులను నిలపకుండ వ్యూహాత్మకంగా రేవంత్‌రెడ్డి కోసమే చంద్రబాబు నిర్ణయం తీసుకున్నాడని ప్రచారమైన వేళ,తాజాగా వచ్చిన తెలంగాణ ఫలితాలు మాత్రం తెలుగు తమ్ముళ్లకు,పసుపు దళానికి నూతన ఉత్తేజాన్ని కలిగిస్తున్నాయని చెప్పొచ్చు. దీంతో తెలంగాణలో అభయహస్తం గెలుపుతో..ఆంధ్రాలో తెలుగుదేశం గెలుపు ఖాయమని తెదేపా నేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

# యాగంటిలో కార్తీక సోమవారం సందడి

**(మొదటి పేజీ తరువాయి ) :**కాశివిశ్వేరస్వామి, అగస్త్య పుష్కరిణి, పెద్దకోనేరు, గుహలయాలను సందర్శించారు.రాజగోపురం ముందు గల దీపస్తంభం వద్ద మహిళలు కార్తీక దీపాలను వెలిగించారు. వేలాదిగా తరలివచ్చిన భక్తులు పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఆధ్వర యంలో నిర్వహింపజేస్తున్న శ్రీ ఉమామహేశ్వర నిత్యాన్నదానసత్రం, బ్రాహ్మణ, ఆర్యవైశ్య, రైతుసంఘం, ఇతర అన్నదాన సత్రాల్లో భోజనసదుపాయాలు కల్పించారు.బనగానపల్లె ఆర్టీసీ డిపో మేనేజర్ కార్తీక సోమవారాన్ని పురస్కరించుకుని ప్రత్యేక బస్సు సదుపాయాలను కల్పించారు. బనగానపల్లె సిఐ తిమ్మారెడ్డి,ఎస్ఐలు రామిరెడ్డి,వీరాంజనేయులు, వారి సిబ్బంది ఆలయం వద్ద భక్తులు తగిన భద్రత,బందోబస్తు కల్పించారు. యాగంటి ఉమామహేశ్వరస్వామి వారి సన్నిధిలో పలు అభివృది ్ధ పనులు బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సహాయ సహకారాలతో దేవాదాయశాఖ మరియు డీఎంఫ్ నిధులతో రూ.2.11కోట్లతో సీసీ రోడ్లు,సెంట్రల్ లైటింగ్,డ్రైన్ ్,సైడ్‌వాల్స్,పబ్లిక్ టాయిలెట్స్ పలు అభివృద్ధి పనులతో,కొత్త హంగులతో నిర్వహించారు.ఈ కార క్రమంలో అర్చకులు మహేష్ శర్మ,కిషోర్ శర్మ,సత్యనారాయణ శర్మ,లోకనాథ్ శర్మ,దేవుడు,ప్రవీణ్‌శర్మ,ఆలయ సిబ్బంది ప్రసాద్,రమేష్,అధిక సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాల జిల్లా వైసిపి నాయకుడిపై ఆరా

**తిమోతికి వైసిపి పార్టీ అధిష్టానం నుంచి పిలుపు**



**ఆత్మకూరు డిసెంబర్4,ప్రభాతవార్త:** ఎస్సీ నియోజకవర్గంలో అధికార ప్రతిపక్ష పార్టీల అభ్యర్థులను ఖరారు చేసేందుకు ఆయా పార్టీలకు చెందిన సర్వేలు కొనసాగిస్తున్నారు. రాష్ట్ర రెండు ప్రధానపార్టీల నేతలు ఓటు బ్యాంకు ఉన్న దళిత నాయకుడు నంద్యాల జిల్లా వైసిపి ప్రధాన కార్యదర్శి ఎల్లారి తిమోతిపై ఐప్యాక్ ఇంటలిజెన్సీ విభాగాలకు చెందిన అధికారులు సర్వే చేస్తున్నట్లు సమాచారం. శుక్రవారం వైసిపి పార్టీ కార్యాలయం నుంచి ఫోన్‌కాల్ వచ్చినట్లు తెలిసింది. మరో వైపు ఇంటలిజెన్సీ విభాగం నుంచి ఒ అధికారి ప్రధాన కార్యదర్శితో మాట్లాడినట్లు తెలిసింది. నందికొట్కూరు నియోజకవర్గంలో మీకు బంధువులు ఉన్నారా ఓటు శాతం ఎంత వరకు ఉంటుంది అనే విషయాలు అడిగి తెలుసుకున్నట్లు సమాచారం. ప్రస్తుతం వైసిపి జిల్లా కార్యదర్శికి త్వరలోనే పిలుపు వస్తుందని సమాచారం పట్టణంలో చర్చ కొనసాగుతుంది. నియోజకవర్గంలో దళిత వాడలో తిమోతి వైసిపి పార్టీ కోసం ఓటరులను చైతన్య వంతం చేస్తూ ఎంఎల్ఏ శిల్పా చక్రపాణిరెడ్డి ఆశిస్సులతో వైసిపి పార్టీలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. గతంలో ఆత్మకూరు మున్సిపాలిటీలో వార్డు కౌన్సిలరుగా విదులు నిర్వహించిన తిమోతికి రాష్ట్ర వ్యాప్తంగా మంచి పట్టు ఉండడంతో నామినేటెడ్ పదవులో జిల్లా కమిటీలో దళిత సామాజిక వర్గానికి చెందిన రాజకీయ నాయకుడిగా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. త్వరలోనే ఈ నాయకుడిపై ఐప్యాక్, ఇంటలిజెన్సీ సర్వేలు ప్రారంభం కావడంతో ఎస్సీ నియోజకవర్గాల్లో ఊహించని రాజకీయ పరిణామాలు జరగవచ్చని ప్రజలు చర్చించుకుంటున్నారు.

# భవనం కేటాయించాలి

**ఆలూరు,డిసెంబరు 4,ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ యూనియన్‌కు భవనం కేటాయించాలని సోమవారం స్పందనలో యూనియన్ అధ్యక్ష,కార్యదర్శులు రామ్మోహన్,రాజు,క్రిష్ణల ఆధ్వర్యంలో మండల అధికారి అల్లాబకాష్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ నిత్యం సమస్యలను వార్త రూపంలో తెలుపు తున్న జర్నలిస్టులపై దాడులు జరుగుతున్న నేపథ్యంలో జర్నలిస్టుల ఐక్యతగా ఉండేందుకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి ఏపీడబ్ల్యూజేఎఫ్ ఆలూరులో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. తమ సమస్యలపై చర్చించుకొనుటకు,సమావేశం ఏర్పాటు చేసుకొనుటకు మండల పరిషత్ నూతన సముదాయ భవనం లో ఒక భవనం కేటాయించాలని తెలిపారు. ఎంపిడిఓ అల్లాబకాష్ సానుకూలంగా స్పందిస్తూ త్వరలోనే పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ఉపాధ్యక్షులు జగదీష్‌రెడ్డి పాల్గొన్నారు.

# మండలంలో నేటినుండి సామాజిక తనిఖీ

**మంత్రాలయం,డిసెంబర్ 4,ప్రభాతవార్త:**మంత్రాలయం మండలంలోని గ్రామాల్లో నేటినుండి సామాజిక తనిఖీ నిర్వహిస్తున్నట్లు ఏపిడి లోకేశ్వర్ అన్నారు.సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సామాజిక తనిఖీ సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 17వ సామాజిక తనిఖీలో భాగంగా ఎన్ఆర్ఈజీఎస్,పంచాయితీరాజ్ శాఖల్లో చేసిన పనులకు సామాజిక తనిఖీ చేస్తారన్నారు.సామాజిక తనిఖీ బృందం గ్రామాలకు వచ్చినప్పుడు పనుల వివరాలు తెలియజేయాలన్నారు.కాబట్టి ఆయా గ్రామాల ఎఫ్ఏలు,టిఏలు,ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లు అందుబాటులో ఉండి వివరాలు తెలియజేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ మణిమంజరి,పిఆర్ఏఈ నరసింహులు, మల్లికార్జున,ఈసి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు

**బేతంచెర్ల,డిసెంబర్4,ప్రభాతవార్త:** మండల పరిధిలోని సీతారామాపురం గ్రామానికి చెందిన జి.బ్రహ్మయ్య(50)అనే టీడీపీ కార్యకర్త అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన కుటుంబ సభ్యులను నంద్యాల జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు పోలూరు వెంకటేశ్వరరెడ్డి,యువ నాయకుడు గౌతమ్‌కుమార్‌రెడ్డి,టీడీపీ మండల కన్వీనర్ యల్ల నాగయ్య,సీనియర్ నాయకులు పోలూరు రాఘవరెడ్డిలు పరామర్శించారు.పార్టీలో చాలా కాలంగా పనిచేస్తూ కీలకపాత్ర పోషించే బ్రహ్మయ్య మృతి బాధాకరమని వారన్నారు.బ్రహ్మయ్యకు ఇద్దరు కుమారులు,కుమార్తె ఉన్నారు.వారితోపాటు స్థానిక టీడీపీ నాయకులు కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# అంగన్వాడీల సమ్మె నోటీసు

**నందికొట్కూరు,డిసెంబర్ 4,ప్రభాతవార్త:** సమస్య పరిష్కారం కోసం ఈ నెల 8వ తేదీ నుండి నిరవధిక సమ్మె చేస్తున్నట్లుగా సోమవారం అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ నాయకులు సిఐటియు ఆధ్వర్యంలో పంచాయితీ కార్యదర్శి గోపాల్‌కు సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షుడు కె.బాస్కర్‌రెడ్డి మాట్లాడుతు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీల సమస్యలను పరిష్కారం చేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్నాయని, వేతనాలు పెంపు, గ్రాజ్యుటి అమలు తదితర సమస్యలను పరిష్కారించాలని కోరిన పట్టించెఉకోవడంలేదని, ఎన్నికల ముందు తెలంగాణ రాష్ట్రం కంటే మెరుగైన వేతనాలు ఇస్తామని హామీ ఇచ్చారని, సుప్రీం కోర్టు ఆదేశ్యాలను సైతం పట్టించుకోవడం లేదని అనేక సమస్యల కోసం ఈ నెల 8 నుండి నిరవధిక సమ్మెలోకి వెళుతున్నట్లుగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో చంద్రకళ, హారిప్రియ, చెన్నమ్మ, దేవమ్మ, లక్ష్మిదేవి తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి,అరాచకాలకు రాష్ట్ర ప్రజలే బుద్ధిచెబుతారు..

**:- తెదేపా రాష్ట్ర కార్యదర్శి వైకుంఠం మల్లికార్జునచౌదరి**

**ఆలూరు,డిసెంబరు 4,ప్రభాతవార్త :** రానున్న 2024ఎన్నికల్లో జగన్ అవినీతి,అరాచకాలకు రాష్ట్ర ప్రజలే బుద్ధిచెబుతారని తెదేపా రాష్ట్ర కార్యదర్శి వైకుంఠం మల్లికార్జునచౌదరి అన్నారు. సోమవారం పట్టణంలోని ఆయన స్వగ్రామంలో విలేకర్లతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు రానున్న ఎన్నికల్లో ఏపిలో కూడా టిడిపి గెలుపుకు నాంది కాబోతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ఎన్నికల్లో కెసిఆర్ నియంత,నిరంకుశ పాలనకు ప్రజలు విసిగిపోయి ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పి కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరథం పట్టారన్నారు. చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసేందుకు అన్ని వర్గాల ప్రజలు సిద్దంగా ఉన్నారన్నారు. వైసిపి ప్రభుత్వం ఎన్ని జిమ్మిక్కులు చేసి ఎన్ని పథకాలు ప్రవేశపెట్టినా రాష్ట్ర ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. జగన్ సర్కార్‌ను గద్దెదింపడం ఖాయమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి భీమలింగప్ప చౌదరి,వెంకటరామప్ప,మాఘం ఉమాపతి,కర్రెన్న,రామప్ప ,వైకుంఠం యువత పాల్గొన్నారు.

# తుగ్గలి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి

**తుగ్గలి,డిసెంబరు 4,ప్రభాతవార్త :**
తుగ్గలి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని ఏపి రైతుసంఘం నాయకుడు నబీరసూల్,సిపిఐ మండల అధ్యక్షులు సుల్తాన్‌లు డిమాండ్ చేశారు. సోమవారం తుగ్గలిలోని తహశీల్దార్ కార్యాలయం వద్ద సిపిఐ-ఏపి రైతుసంఘం ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తుగ్గలి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలన్నారు. తుగ్గలి మండలం కరువుతో అల్లాడిపోతుందని ఇక్కడి రైతులు,రైతు కూలీలు ఉపాధి కరువై తమ ఇళ్లకు తాళాలు వేసి ముసలి ముతకను ఇంటి వద్దవదిలి పొట్టకూటి కోసం సుదూర ప్రాంతాలకు వలస వెళ్లాల్సిన దుస్థితి నెలకొందన్నారు. వర్షపాతం తకు ్కవగా నమోదు కావడంతో రైతులు అప్పులు చేసి పంటలు సాగు చేస్తే చివరికి రైతులకు చేసిన కష్టం కూడా రాక తీవ్ర నష్టపోయారన్నారు. మండలాన్ని కరువు మండలంగా ప్రకటించకపోతే మండలంలోని రైతులందరిని పెద్దఎత్తున సమీకరణ చేసి ధర్నాను నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు రోల్లపాడు వెంకటేష్,లాలెన్న, సుంకన్న,మాబుపీరా,వినోద్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

# తుఫాన్ పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలి

**పెద్దకడబూరు,డిసెంబర్ 4,ప్రభాతవార్త:**నేడు,రేపు మిఛాంగ్ తుఫాన్ కారణంగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున రైతులు తమ పంటలను కాపాడుకునేందుకు అప్రమత్తంగా ఉండాలని ఏఓ వరప్రసాద్ రైతులను కోరారు.సోమవారం రైతులు పండించిన పంటలను క్షేత్రస్థాయిలోకి వెళ్ళి దగ్గరుండి సురక్షిత ప్రాంతాలకు తరలించారు.అలాగే రైతులు పంటలు కాపాడుకోవడానికి పలు సూచనలు,సలహాలు తెలియజేశారు.పంట తడవకుండా తార్పాలిన్‌లు అందుబాటులో ఉంచుకోవాలన్నారు.గింజలకు మొలకలు రాకుండా కాపాడుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిఈఓలు చతదితరులు పాల్గొన్నారు.

# హంద్రీ నీవా గండిపై స్పందించాలని ఇ.ఇ.కి వినతి పత్రం

**నందికొట్కూరు,డిసెంబర్ 4,ప్రభాతవార్త:** రైతులు తమ పోలాలకు వెళ్ళే కాలువపై తాత్కాలికంగా పైపులైన్ వేయడంతో ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకం నుండి భారీగా హంద్రీ నీవాకు నీటిని విడుదల చేయడంతో పైపులైన్ కొట్టుకు పోవడం జరిగిందని దీఈంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే చర్యలు తీసుకోవాలని సిపియం నాయకులు నిరసన తెలిపి ఈఈ జి.పురుషోత్తంకు వినతి పత్రం అందజేశారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో సిపియం నాయకులు పి.పక్కీర్‌సాహెబ్, టి.గోపాలక్రిష్ణ మాట్లాడుతు మల్యాల రైతుల భూములు దాదాపు 2వేల ఎకరాలు ప్రాజెక్టుల కింద పోయాయని, మిగిలిన భూములతో వారు జీవనం చేస్తున్నారని తాత్కాలిక పైప్‌లైన్ ఇబ్బందులు ఎదుర్కోంటున్నారని, రైతుల కోసం బ్రిడ్జి ఏర్పాటు చేస్తామని అప్పటి ఈఈ రెడ్డి శేఖర్‌రెడ్డి హామీ ఇచ్చి కంకర, ఇసుక, పైపులు తెచ్చారని అయితే పనులు ప్రారంభం కాకపోవడంతో వాటిని కాంట్రాక్టర్లు తరలించుకొని పోయారన్నారు. ఇప్పటికైన స్పందించి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళి బ్రిడ్జి ఏర్పాటు చేయాలని లేని పక్షంలో రైతులను సమీకరించి హంద్రీనీవా కాలువను పూడ్జివేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాగన్న, వేణుగోపాల్, రైతులు పాల్గొన్నారు.

# కరువు స్కాలర్‌షిప్ ప్రతి విద్యార్థికి రూ.10వేలు ఇవ్వాలి

**ఆలూరు,డిసెంబరు 4,ప్రభాతవార్త :** కరువు ప్రాంత విద్యార్థులకు అన్ని రకాల ఫీజులు రద్దు చేసి కరువు స్కాలర్‌షిప్ ప్రతివిద్యార్థికి రూ.10వేలు ఇవ్వాలని పిడిఎస్‌యు తాలుక కార్యదర్శి మునిస్వామి అన్నారు. సోమవారం పిడిఎస్‌యు ఆధ్వర్యంలో తహశీల్దార్‌కు వినతిపత్రం అందచేశారు. అనంతరం మునిస్వామి మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ప్రజలు కరువు కాటకాలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. జిల్లాలో వర్షాలు లేక,పంటలు పండక ప్రజలకు ఉపాధి లేక వలస వెళుతూ చదువుతున్న విద్యార్థులను వెంట పెట్టుకుని వెళ్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వలసలు నివారించడంలో పూర్తిగా విఫలం చెందిందని విమర్శించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వలస భాదిత విద్యార్థులకు అన్ని రకాల ఫీజులు ప్రభుత్వమే భరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తాలుక ఉపాధ్యక్షులు మధు,నరసింహులు, సర్వేయర్లు అంబన్న,మహేష్ తదితరులున్నారు.

# ప్రభుత్వం చేసిన మేలు ప్రజల్లోకి తీసుకెళ్దాం

**తుగ్గలి,డిసెంబరు 4,ప్రభాతవార్త :** రాష్ట్రంలోని ప్రజలకు ప్రభుత్వం చేసిన మేలును ప్రజల్లోకి తీసుకెళ్లి టిడిపి దుష్ప్రచారాన్ని తిప్పి కొడదామని ఆ పార్టీ మండల అధ్యక్షులు జిట్టా నాగేష్, సచివాలయ కన్వీనర్ హనుమంతు,వైస్ ఎంపిపి ఎర్రనాగప్ప,సచివాలయ కన్వీనర్ గుంతారఘులు అన్నారు. సోమవారం మండల పరిధిలోని జొన్నగిరి గ్రామంలో సచివాలయం-2 నందు ఏపికి జగనే సిఎం ఎందుకు కావాలి కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం సంక్షేమ పథకాల ద్వారా డిబిటి,నాన్ డిబిటి బోర్డు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగున్నరేళ్ల కాలంలో రాష్ట్ర ప్రజలకు చేసిన సంక్షేమం, అభివృద్ధిని చూసి దేశమే కాకుండ ప్రపంచమంతా ఆంధ్రప్రదేశ్ వైపు చూసేలా విద్య,వైద్య రంగాలతో పాటు అన్ని రంగాలను అభివృద్ధి చేశారన్నారు. గతంలో టిడిపి ప్రభుత్వం పేదప్రజలకు హామీలను ఇచ్చి వాటిని నెరవేర్చక మోసం చేసిందన్నారు. సిఎం జగన్ పేదప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చి చరిత్ర సృష్టించారన్నారు. దీంతో వాలంటీర్లు ప్రతి ఇంటికి వెళ్లి చేసిన మంచిని వివరించాలని కోరారు. వచ్చేవి పెత్తందారులు,పేదల మధ్య ఎన్నికలని పేదల పక్షాన నిలిచిన వైసిపిని గెలిపించాల్సిన భాధ్యత ప్రతిఒక్కరు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో లోకనాథ్‌రెడ్డి,తుగ్గలి మోహన్‌రెడ్డి,విష్ణువర్ధన్‌రెడ్డి,లంకాయపల్లి హనుమంతరెడ్డి,జొన్నగిరి పకీరప్ప,తేరప్ప,సుంకప్ప,రాంపురం గంగాధర్,గోవిందరాజులు, ఈఓఆర్‌డి తిరుపాల్,పంచాయతీ సెక్రటరీ గోపాల్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

# చాగలమర్రిలో చైన్‌స్నాచింగ్

**చాగలమర్రి,డిసెంబర్4,ప్రభాతవార్త:** చాగలమర్రి పట్టణంలోని శ్రీనివాసనగర్ కాలనీకి చెందిన వెంకటసుబ్బయ్య,లక్ష్మిదేవి దంపతులు తెల్లవారుజామున బీమలింగేశ్వరస్వామి ఆలయానికి వెలుతుండగా సమీప కాలనీలో గుర్తు తెలియని దుండగుడు ఆమె మెడలోని గొలుసును లాక్కెళ్లిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది.ఎస్ఐ రమణయ్య తెలిపిన వివరాల మేరకు శ్రీనివాసనగర్ కాలనీకి చెందిన దంపతులు ఇంటి వద్ద నుండి కాలినడకన ఆలయానికి బలుయదేరారని పాత ఎస్సీకాలనీ సమీపానికి చేరుకోగానే దుండగుడు ఆమె మెడలోని గొలుసును గుంజడంతో మూడు ముక్కలుగా విరిగి ఒక ముక్క దుండగుడి చేతిలోకి వెళ్లిపోయింది.వెంటనే దుండగుడు అక్కడ నుండి ద్విచక్రవాహనంలో పారిపోయాడని దాదాపు రెండు తులాల బంగారు గొలుసు చోరీకి గురైందని బాధితురాలి ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టామని ఎస్ఐ రమణయ్య తెలిపారు.

# గాన గంధర్వుడు పద్మశ్రీ ఘంటసాల



**ఆదోని రూరల్,డిసెంబరు 4,ప్రభా తవార్త :** పద్మశ్రీ ఘంటసాల గాన గంధర్వుడని ఘంటసాల సప్తస్వ రాల కళాసమితి గౌరవ అధ్యక్షులు టి ఆంజనేయులు,అధ్యక్షులు బి నీలకంఠప్ప,ప్రధాన కార్యదర్శి బసవరాజు స్వామి,ఉపాధ్యక్షులు సాకరే మల్లేశ్వరరావులు అన్నారు. సోమవారం ఘంటసాల 101వ జయంతి ఘంటసాల సప్తస్వరాల కళాసమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఘంటసాల చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పద్మశ్రీ ఘంటసాల 1922 డిసెంబరు 4న చౌటుపల్లి నందు జన్మించారన్నారు. తెలుగు సినీ ప్రపంచ చరిత్రలో తిరుగులేని సంగీత సారథ్యం వహించి శాస్త్రీయ సంగీత పాటలు నేటికీ శ్రోతల మనసులో ముద్రించబడ్డాయన్నారు. ప్రపంచానికి ఆయన అందించిన మహా కవిత్వం భగవద్గీత గాత్రం నేటికీ అందరికి సుపరిచితమని అటువంటి మహానీయుని జయంతిని జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గురుదేవ్ స్వామి,గుడికల్ కుమారస్వామి, రామన్న యాదవ్,మద్దిలేటి, నాగేష్,హనుమంతు,ఈరన్న తదితరులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్దలతో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం నిర్వాహణ

**జూపాడుబంగ్లా, డిశంబర్ 4 ,ప్రభాతవార్త :** జూపాడుబంగ్లా మండలం పారుమంచాల గ్రామంలో టిటిడి ఈఓ ధర్మారెడ్డి దంపతుల ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన సీతా రామాంజనేయ స్వామి దేవ స్థానంలో సోమవారం భక్తి శ్రద్దలతో విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా ఆలయంలో పండితులు స్వామి వార్లకు విష్వక్సేన పూజ, పుణ్యావహచన,అకల్మషహోమం,పంచగవ్యప్రశన, రక్షాబంధన, అధివాసము,,అధివాసత్రయ హోమములు, రత్నన్యాసములు, బింబస్థాపన, సర్వకుండేషు అగ్నిప్రతిష్ట, కళాపకర్షణ,కుంభస్థాపన, కుంభారాధన, విశేష హోమములు, మూలవిగ్రహ ప్రతిష్ట, పూర్ణహుతి తదితర కార్య క్రమాలు నిర్వహించారు. ఈ కార్య క్రమంలో నర్రెడ్డుల శ్రీనివాస రెడ్డి, తర్తూరు సర్పంచ్ పిఎం నాగిరెడ్డి,ఆలయ ఈఓ వెంకటరమణ,పోచ లోకేశ్వరెడ్డి,ఈదుల నారాయణ రెడ్డి, ఈదుల ఈశ్వరెడ్డి,పోచా హేమశేఖరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగుల హక్కు పోరుబాటను విజయవంతం చేయండి

**ఆదోనిలీగల్, డిసెంబర్04, ప్రభాతవార్త;** వికలాంగుల హక్కుల పోరుబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు కె.ఈరన్న, ఆదోని డివిజన్ అద్యక్షులు కమతం వెంకటేష్ పిలుపునిచ్చారు. ఈ మేరకు సోమవారం ఉదయం వికలాంగుల హక్కుల పోరుబాట ప్రచార రథం కార్యక్రమంలో భాగంగా మండలంలోని దొడ్డనగేరి, నెమలికల్లు, కొత్తూరు, మాంత్రికి, పెద్దతుంబళం గ్రామాల్లో పర్యటించారు. వికలాంగులను కలిసి పోరుబాట ప్రచార రథానికి సంబంధించిన కరపత్రాలను పంపిణణ చేశారు. వికలాంగుల హక్కుల సాధనకై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు, ఆర్గనైజింగ్ షబీర్, సూర్య, రఫిక్ తదితరులు పాల్గొన్నారు.

# మిచాంగ్ తుఫాన్‌పై.. అప్రమత్తగా ఉండండి

**(మొదటి పేజీ తరువాయి ) :** తుపాన్ ప్రబావము అదికమైతే బాదితులు క్యాంపు నుంచి ఇంటికి వెల్లుటప్పుడు చిరునవ్వుతో వెల్లాలన్నారు. గతంలో మాదిరిగా కాకుండా కుటుంబానికిమరో రూ 500పెంచి రూ 2500 ఇవ్వాలని వర్షాలుతగ్గిన వెంటనే నష్టాన్ని అంచానా వేయాలిని సూచించినట్లు చెప్పారు.

మిచాంగ ్తుఫాన్ వల్ల 8జిల్లాఉ నెల్లూరు, తిరుపతి, ప్రకాశం, బాపట్ల, కృష్ణా, పశ్చిమగోదావరి కోనసీమ,కాకినాడ, జిల్లా ల్లో చాలా ఇబ్బందులు ఉంటాయని చెప్పారు. తుపాన్ ప్రభావము వల్ల గంటకు 210కిలో మీటర్ల మేర ఈఉదరుగాలు వీస్తాయని చెప్పారు. అయితే బాపట్ల వద్ద తీర్మఉ దాటుతున్న నేపద్యములో గంటకు 110కిలో మీటర్ల వరకు మాత్రమే వీస్తాయని చెప్పారు. అందు కోసం తిరుపతిజిల్లాకు 2కోట్లు, మిగతా జిల్లాకు రూ కోటి అందించామని సియం చెప్పినట్లు కలెక్టరు చెప్పారు. ప్రతి కలెక్టరు, యస్‌పి దీనిని ఒక చాలెంజీగా తీసుకోవాలని సూచించినట్లు చెప్పారు.తుపాన బ్రావము ఉన్న ప్రాంతాల నుంచి అక్కడక్కడ వారిన సురక్షిత ప్రాంతాలకు తరలించాలని 181సహాయ పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు సియం చెప్పారు. 8జిల్లా 308కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు.మనకు గ్రామాల్లో సచివాలయ, వాలంటరీ వ్యవస్థ ఉన్నందుకు వారిని వాడుకోని బాదితులను రక్షించాలని చెప్పారు. అలాగే ఏర్పాటు చేసిన వైద్య శిబిరాల్లో సహాయక చర్యలు చేపట్టాలని చెప్పారు. తుపాన్ వల్ల దెబ్బతిన్న గుడిసెలు, ఇల్లుఉంటే వారి పట్ల మానవతా దృర్పదముతో వ్యవహరించాలని సియం సూచించినట్లు చెప్పారు. అలాగే ఎమర్జెన్సి సర్వీసులు పెట్టాలని వరోసలు తగ్గిన పిదప అలక్ష్యం చేయకుండా సహాయ చర్యలు తీసుకోవాలని చెప్పినట్లు కలెక్టరు చెప్పారు.

# వైసిపితోనే విప్లవాత్మక పాలన

**దేవనకొండ,డిసెంబరు 4,ప్రభాతవార్త :** రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం విప్లవాత్మక పాలన కొనసాగించిందని మరోసారి రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించుకుందామని మండల జడ్‌పిటిసి కిట్టు,ఎంపిపి భర్త లుముంబా,జేసిఎస్ మండల కోఆర్డినేటర్ రాజారెడ్డి,రాష్ట్ర ఎడ్యుకేషన్ చైల్డ్ వెల్ఫేర్ డైరెక్టర్ నిజాల్‌రెడ్డిలు అన్నారు. సోమవారం మండలంలోని మాచాపురం గ్రామంలో ఆంధ్రప్రదేశ్‌కు సిఎం జగన్ ఎందుకు కావాలి అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులందరికి పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలను అందించి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన ఘనత వైసిపి ప్రభుత్వం ప్రభుత్వంతోనే సాధ్యమైందన్నారు. సంక్షేమ పథకాల ద్వారా మాచాపురం గ్రామానికి రూ.11కోట్ల91లక్షలను అందించడం జరిగిందన్నారు. వ్యవసాయం,విద్య,వైద్య రంగాల అభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్ రామాంజనేయులు,రామచంద్రారెడ్డి,వైసిపి నాయకులు పెద్దయ్య,రంగన్న,వాలంటీర్లు పాల్గొన్నారు.

# రాష్ట్రానికి జగనన్నను మళ్లీ గెలిపించుకుందాం

**ఆత్మకూరు డిసెంబర్4,ప్రభాతవార్త:** రాష్ట్రానికి జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిగా గెలిపించుకునే విదంగా ప్రజలు ఆదరించాలని ఆత్మకూరు వైసిపి మండల అధ్యక్షుడు రాజామోహన్‌రెడ్డి, జడ్‌పిటిసి శివశంకర్‌రెడ్డిలు పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని కొట్టాలచెరువు గ్రామ పంచాయతీలో శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ శిల్పా చక్రపాణిరెడ్డి ఆదేశాల మేరకు వైఎపినీడ్ జగన్ అనే కార్యక్రమంను ప్రారంభించారు. ముందుగా గ్రామ ప్రజలకు రాష్ట్ర ముఖ్యమంత్రి అమలు చేసిన నవరత్న సంక్షేమ పథకాలను డ్యాస్ బోర్డుపై ప్రజలకు వివరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వైసిపి నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసి పేద ప్రజలకు అండగా నిలిచాయని వివరించారు. రాబోయే ఎన్నికలో మళ్లీ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా జగన్ ఏ ఎందుకు కావాలి అనే విషయంను ప్రజలు ఆదరించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శులు, వైసిపి సీనియర్ నాయకులు రవినాయక్, కురుకుంద మాబు, సింగిల్ విండోచైర్మన్ సురేష్, జేసిసి కమిటి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# బాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

**బేతంచెర్ల,డిసెంబర్4,ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని టీడీపీ ప్రకటించిన సూపర్‌సిక్స్ పథకాలతోనే పేద ప్రజల జీవితాల్లో మార్పు వస్తుందని నంద్యాల జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు పోలూరు వెంకటేశ్వరరెడ్డి అన్నారు.సోమవారం నగర పంచాయతీ పరిధిలోని 9వ వార్డు(హనుమాన్‌నగర్)లో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న పోలూరు వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన నాటి నుండే సహజ వనరులను కొల్లగొట్టడం జరిగిందన్నారు.రాష్ట్ర ప్రయోజనాలు కాకుండా సొంత ప్రయోజనాలకు వాటిని ఉపయోగించుకుంటూ అక్రమ మార్గంలో సంపాదించడం తప్ప రాష్ట్రాభివృద్ధి పై కాని,సంపాదను సృష్టించడం పైకాని దృష్టిసారించలేకపోయారన్నారు.బినామీ పేర్లతో కంపెనీలను ఏర్పాటుచేసి సహజ వనరులన్నింటిని దోచుకోవడం జరిగిందన్నారు.మరోసారి జగన్‌మోహన్‌రెడ్డికి అధికారం ఇస్తే రాష్ట్రాన్ని దివాళా తీయించి మారో బీహర్ రాష్ట్రంగా మారుస్తాడన్నది ప్రతిఒక్కరు గుర్తించి కొనసాగుతున్న సైకో పాలనకు చరమగీతం పాడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ యల్ల నాగయ్య,సీనియర్ నాయకులు పోలూరు రాఘవరెడ్డి,పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్షావలి చౌదరి,నియోజకవర్గ యువనాయకుడు మన్నె గౌతమ్‌రెడ్డి,రాష్ట్ర ఎస్టీసెల్ కార్యదర్శి రవీంద్ర నాయక్,కౌన్సిలర్లు రామాంజనేయులు,రామగోపాల్,నాయకులు ఆవుల రామకృష్ణ,వేణుగోపాల్,రాముడు,పట్టణ బీసీసెల్ అధ్యక్షులు టైలర్ రాముడు,రామ్మూర్తి,చింతకాయల విజయ్‌కుమార్, తిమ్మరాజు,ఆవుల రాజ్‌కుమార్,కానాల అంజి,అధిక సంఖ్యలో కార్యకర్తలు,నాయకులు,మహిళలు పాల్గొన్నారు.

# స్పందన ఆర్జీలను సత్వరమే పరిష్కరిస్తాం

**కర్నూలు మున్సిపల్, డిసెంబరు 4, ప్రభాతవార్త:** స్పదన ఆర్జీలకు సత్వరమే పరిష్కరించేందుకు కృషిచేస్తామని కర్నూలు నగర పాలక కమిషనరు భార్గవ్‌తేజ అన్నారు. మురహరినగర్‌కు చెందిన వెంకటేశ్వర్లు తమ వీధి యందు రోడ్లు, డ్రైనేజీలు లేవని పందులు, కుక్కల బెడద కూడ ఎక్కువగా ఉందని వీలైనంత త్వరగా సమస్యను పరి స్కరించాలని కమిషనరుకు విన్నవించారు. లక్ష్మీపురం మయురి గ్రీన్‌ల్యాండ్స్‌కు చెందిన హుసేనప్ప ఇతరులు తమ వీధి యందు త్రాగునీటి సరఫరా పారిశుద్యం, రోడ్లు రిపేరి జరగడం లేదని దీని వల్ల కాలనీవాసులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని సమస్యను పరిష్కరించాలని కమిషనరుకు వినతిపత్రం అందజేశారు. పెద్దపాడు శ్రీరామ రెసిడెన్సి నివాసులైన ఆంజనేయులు, ఇతరులు తమ వీధి యందు మున్సిపల్ వాటర్ కనెక్షన్ లేదని త్వరగా సమస్యలను పరిష ్కరించాలని కోరారు. ఆశోక్‌నగర్‌కు చెందిన సురేష్‌బాబు తమ వీధి యుందు మురుగు నీటి కాల్వ చాల చిన్నదిగా ఉండి వర్షంపడినప్పుడు పూడుకుపోయి ఇబ్బందికి గురిచేస్తుందని కొత్తకాల్వ నిర్మించాల్సిందిగా కమిషనరుకు వినతిపత్రం ఇచ్చారు. బంగారుపేట మున్సిపల్ స్కూల్ వెనుక వీధి యందు మురుగునీటి వ్యవస్థ లేదని దీని వల్ల చాల ఇబ్బందులు పడుతన్నామని సమస్యకు ఒక పరిష్కారం చూపాల్సిందిగా గిద్దమ్మ, ఇతరులు కమిషనరును కోరారు. ఈస్పందన కార్యక్రమంలో ఎస్ఈ వేణుగోపాల్, డిప్యూటి సిటి ప్లానర్ మోహన్ కుమార్, డిఈఈ రవి ప్రకాష్ ఎం హెచ్ ఓ విశ్వేశ్వర్‌రెడ్డి, మేనేజరు చిన్నరాముడు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# మద్దూరు సుబ్బారెడ్డి జీవితం అందరికి ఆదర్శం

**నందికొట్కూరు,డిసెంబర్ 4,ప్రభాతవార్త:** మాజీ పార్లమెంట్ సభ్యులు కీ.శే.మద్దూరు సుబ్బారెడ్డి జీవితం అందరికి ఆదర్శమని నేటికి ఆయన చేసిన సేవలు చిరస్థాయిగా నిలిచాయని వక్తలు కొనియాడారు. సోమవారం మండల పరిధిలోని బ్రాహ్మణకొట్కూరులో ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయులు రత్నం ఏసేపు అధ్యక్షతన మద్దూరు సుబ్బారెడ్డి 111వ జయంతి మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 62వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళీలు అర్పించారు. అనంతరం వక్తలు మాట్లాడుతు నంద్యాల పార్లమెంట్‌లో మచ్చలేని నాయకుడని, జిల్లా పరిషత్ చైర్మన్‌గా, ఎమ్మెల్యే, యం.పి.గా పదవులు అలంకరించి వాటికి వన్నె తెచ్చిన మహనీయుడు మద్దూరు అని, జిలా పరిషత్ చైర్మన్‌గా విద్యకు ఆత్యంత ప్రాధాన్యత ఇచ్చి 110 ఉన్నత పాఠశాలలను అప్పటి ప్రభుత్వంతో చర్చించి ఏర్పాటు చేసిన వ్యక్తి అని ఆలాంటి నాయకుడుని ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు బాగా చదివి మంచి పేరు తేవాలని వక్తలు కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మరియమ్మ, మాజీ సింగిల్ విండో చైర్మన్ మద్దూరు హరిసర్వోత్తమరెడ్డి, విద్యా కమిటీ చైర్మన్ పుల్లన్న, కో-ఆప్షన్ మెంబర్ ఎస్.ఖాజామొహిద్దీన్, శ్రీరామ థియేటర్ల అధినేత ఎం.రామిరెడ్డి, రిటైర్డ్ యం.పి.డి.ఓ.రియాజుద్దీన్, అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# టిడిపి ప్రభుత్వంలోనే ముస్లీంలకు పెద్దపీట

**- ముస్లీం మైనార్టీల అభివృద్ధి టిడిపితోనే సాధ్యం : భూమా అఖీల ప్రియ, ఎంఎస్ షరీఫ్**



**ఆళ్లగడ్డ, డిసెంబరు 4, ప్రభాతవార్త:**
ముస్లీం మైనార్టీలకు పెద్దపీట వేసి న్యాయం చేసింది గత టిడిపి మాత్రమేనని అలాగే ముస్లీంల అభివృది ్ధ టిడిపి అధికారంతోనే సాధ్యమని మాజీ మంత్రి భూమా అఖీల ప్రియ పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని డా.రామలింగారెడ్డి కళ్యాణమండపంలో ముస్లీంల ఆత్మీయ సదస్సు నిర్వహించారు. ఈసమావేశానికి ముఖ్య అతిథిగా మాజీ శాసన మండలి చైర్మన్ ఎం ఎస్ షరీఫ్ హాజరయ్యారు ఈసందర్భంగా భూమా అఖీల ప్రియ మాట్లాడుతూ రాష్ట్రంలో ముస్లీం మైనార్టీలకు పెద్ద పీట వేసిన ఘనత తెలుగుదేశం పార్టీకే చెందుతుందన్నారు. 1983 ముందు హైదరాబాద్ పాత బస్తీలో మతకలహాలు ఎక్కువగా జరిగేవని ఎన్‌టి రామరావు ముఖ్యమం త్రిగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన వెంటనే హైదరాబాద్‌లో మతకలహాలు అణిచివేశారని అలాగే మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం వచ్చిన తరువాత ముస్లీంలకు తగిన ప్రాధాన్యత కల్పించిన ఘనత టిడిపి ప్రభుత్వానికి దక్కుతుందని తెలిపారు. వారి హయాంలోనే రా ష్ట్రంలో అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో షాదిఖానాలు, దుల్హన్ పథకం తదితర ముస్లీం మైనార్టీల సంక్షేమం ద్వారా అనేక పథకాల ముస్లీంల అభ్యున్నతికి దోహదపడిందన్నారు. అలాగే పవిత్రమైన మక్కాకు వెళ్లెందుకు ప్రత్యేకంగా విజయవాడ, కడపలలో హాజ్‌హౌస్‌లను ఏర్పాటు చేసిన ఘనత టిడిపికే దక్కుతుందన్నారు. వైసీపీ ప్రభుత్వంలో ముస్లీంలపై అఘాయిత్యాలు ఎక్కువగా జరుగుతున్నాయని మదనపల్లె, నంద్యాల ఇతరేతర ప్రాంతాల్లో ముస్లీం మహిళలపై దాడులు జరిగినా మైనార్టీశాఖ మంత్రి అంజాద్‌బాష ఏరోజు కూడ ముస్లీం పట్ల కనీస సానుభూతి తెలుపలే దన్నారు. . టిడిపి అధికారంలోకి రాగానే ముఖ్యనేతలతో మాట్లాడి ప్రతి మండలానికి ఒక మదరసాను ఏర్పాటు చేస్తామని ఆమె హామి ఇచా ్చరు. అనంతరం శాసన మండలి చైర్మన్ ఎంఎస్ షరీఫ్ మాట్లడుతూ భూమా కుటుంబంతో ఎంతో అనుబంధం ఉందని ముస్లీం మైనార్టీల సంక్షేమం పట్ల మాజీ ఎమ్మెల్యే భూమా శోభానాగిరెడ్డి తననో చర్చించేవారన్నారు. 2024లో ముస్లీం మైనార్టీ సోదరులు కీలకపాత్ర పోషించి టిడిపి గెలుపుకు కృషిచేయాలన్నారు. తదుపరి రాష్ట్ర కార్యదర్శి అద్దంకి నియోజకవర్గ కార్యదర్శి షమీమ్ ఖాన్, టిడిపి రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి అన్సర్ బాష, మాజీ జడ్పీటిసి చాంద్‌బాష, కౌన్సిలర్ ఉశేన్‌బాష, ఉశేని తదితరులు మాట్లాడారు. ఈకార్యక్రమంలో కాంట్రాక్టరు జిలాని, వుశేని నియోజకవర్గంలోని అన్ని మండలాల మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పేదల ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించండి



**నంద్యాల క్రైం, డిసెంబరు 04, ప్రభాతవార్త:** పేదలకు మంచి చేసిన ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలని ఎమ్మెల్యే శిల్పా రవిచం ద్రకిశోర్‌రెడ్డి అన్నారు. సోమవారం 22వ వార్డు క్రాంతినగర్‌లో 187వ రోజు గడప గడపకు మనప్రభుత్వం చేరుకుంది. ఆ వార్డు కౌన్సిలర్ చంద్రశేఖర్‌రెడ్డి అధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం కొనసాగింది. ఎమ్మెల్యే శిల్పా రాకతో ఊరురా ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది. సంక్షేమ అభివృద్ధి పథకాలను పారదర్శకంగా సంతృప్తి స్థాయిలో గడప వద్దకే చేరుస్తున్న రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రజానీకం నిండుమనస్సుతో ఆశీర్వదించాలని కోరారు. సిఎం రాసిన లేఖలను ప్రతి ఇంటికి వెళ్లి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. సమస్యలు ఉంటే అక్కడికక్కడే అధికారులతో మాట్లాడి పరిస్కరించడంతో మంచి స్పందన లభిస్తుందని పేర్కొన్నారు. మున్సిపల్ చైర్మన్ మాబున్నిసా, మార్కెట్‌యార్డు చైర్మన్ మహేశ్వర్‌రెడ్డి, ఎపీఎస్పీ డిసిఎల్ శశికళారెడ్డి, వైసీపీ నాయకులు రామసుబ్బారెడ్డి, శంకర్‌రెడ్డి, మణిమోహన్‌రెడ్డి, మల్లిఖార్జునరెడ్డి, శ్రీనివాసులు, రాజశేఖర్‌రెడ్డి, నల్లగట్ల రామిరెడ్డి, శంకర్‌రెడ్డి, లక్ష్మీప్రసన్న, సుబాన్, మున్నా, శేషిరెడ్డి, రామచంద్రుడు, నంద్యాల తాలూక సిఐ దస్తగిరి బాబు, రెవిన్యూ అధికారులు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## సబ్ రిజిష్ట్రారు కార్యాలయం కలెక్టరు అకస్మిక తనికీ

- రెవెన్యు కార్యాలయం రికార్డులు తనికీ
- ఓటర్ల జాబితాలో నమోదుకు డ్యాకుమెంట్లు తప్పని సరి





**నందా ్యల, డివంబరు 4, ప్రభాతవార్తప్రతినిధి :** ప్రత్యేక ఓటర్ల సవరణ కార్యక్రమము ద్వారా స్వీరించిన దరఖాస్తులను క్షుణంగా పరిశీలించి సంబందితడ్యాకుమెంట్లను ఫైల చేసుకున్న తర్వాతనే ఓటర్ల జాబితాలో పొందుపరచాలని కలెక్టరు మనజీర జిలానీ బియల్‌ఓలను అదేశించారు. సోమవారము సాయంత్రము జిల్లా కలెక్టరు మనజీర జిలానీ సబ్ రిజిష్ట్రారు కార్యాలయం, రెవెన్యు కార్యాలయాలను అకస్మికంగా తనికీ చేశారు. ఈసందర్బముగా కలెక్టరు మాట్లాడుతూ ప్రత్యేక ఓటర్ల సవరణ కార్యక్రమము ద్వారా స్వీకరించిన దరఖాస్తులకు సంబదించి ఓటర్ల జాబితాలో కొత్తగా నమోదుకు ఫార్మం-6 తొలగింపులకు ఫార్మం-7మార్పులు, చేర్పులకు ఫార్మం-8కి సంబందిత డ్యాకెమెంట్లను ఫైల్ చేసుకున్న పిదప జాబితాలో పొందు పరచాలని అదేశించారు. డెత్ ఓటర్లకు సంబదించి దృవప్రతాలుసమర్పించని పక్షంలో పంచనామ నిర్వహించి సంబందిత పత్రాలు ఫైల్ చేసుకుని తొలగించాలన్నారు. బారత ఎన్నికల సంఘం అదేశాల మేరకు బూత ల రిజిష్టర్లు నిర్వహిస్తూ ప్రొసిజర్ ప్రకారముఫాలో కావాలని కలెక్టరు చెప్పారు. ఎలక్ట్రోరల్ అబ్జవర్ తనికీ సమయంలో ఓటర్ల జాబితాలో తప్పులు దొర్లినట్లు నిర్ధారణ అయితే సంబందిత బియల్‌ఓలపై చర్యలు తప్పవన్నారు. అనంతరము సబ్ రిజిష్ట్రారు కార్యాలయంలోమ జనముగుమికూడకుండాఎప్పటికప్పుడు రిజిష్టేషన్ ప్రక్రియ పనులు ముగించి పంపాలన్నారు. కార్యాలయంలో ఏవైనా పరికరాలు ఇతర సదుపాయాల లోపాలుంటే పై అదికారుల నుండి తెప్పించుకోవాలన్నారు. వీలైనంత త్వరలో ప్రజల పనులు పూర్తి చేసి పంపాలని సూచి ంచారు.

## శబరిమల పయనమైన మేయర్



**కర్నూలు మున్సిపల్, డిసెంబరు 4, ప్రభాతవార్త:** నగర మేయర్ బి వై రామయ్య కేరళలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శబరిమలై వెళ్లారు. అక్టోబరు 25న అయ్యప్పస్వామి మాల ధరించిన ఆయన సోమవారం ఏ క్యాంపులోని అయ్యప్పస్వామి ఆలయం నుండి ఇరుముడితో శబరిమలై బయలుదేరారు. కాగ శుక్రవారం తిరిగి ఆయన నగరానికి రానున్నారు.

## రూ.15 లక్షలతో.. సిసి రోడ్లకు భూమిపూజ



**పెద్దకడబూరు, డిసెంబర్ 4, ప్రభాతవార్త:** మండల పరిధిలోని హనుమాపురం గ్రామ సమీపంలో ఉన్న ఎస్ఎంఎల్ డిగ్రీ కళాశాల నందు రూ.15 లక్షలతో నిర్మించే సిసిరోడ్ల నిర్మాణానికి ఎంఎల్ఏ సోదరుడు, టిటిడి పాలక మండలి సభ్యులు సీతారామిరెడ్డి సోమవారం భూమిపూజ చేశారు. అధ్యాపకులు, విధ్యార్థుల విజ్ఞప్తి మేరకు కాళాశాలలో సిసిరోడ్లు వేయడం జరుగుతుందని, నిర్మాణ పనులను వీలు అయినంత త్వరలో పూర్తి చేయాలని అధికారులను సీతారామిరెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల నాయకులు పురుషోత్తంరెడ్డి, రాంమోహన్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, సర్పంచ్ పూజారి ఇందిరమ్మ, ఈరన్న, ప్రిని ్సపల్ మెహబూబ్‌భాష, సూపరిండెంట్ మద్దిలేటి, పూర్వ విధ్యార్థులు లక్ష్మీనారాయణరెడ్డి పాల్గొన్నారు.

## సాయిధ దళాల కుటుంబాల సంక్షేమానికి సహకరించాలి

-జాయింట్ కలెక్టరు



**కర్నూలు విద్య, డిసెంబరు 4, ప్రభాతవార్త:** దేశ రక్షణకు నిరంతర సేవలు అందిస్తు యుద్ధంలో మరణించిన పదవి విరమణ గావించిన సాయుధ దళాల కుటుంబాల సంక్షేమానికి తమ వంతు సహాయ సహకారాలు అందించాలని జాయింట్ కలెక్టరు నారపురెడ్డి మౌర్యా అన్నారు. సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్‌హాల్‌లో స్పందన కార్యక్రమం అనంతరం త్రిసాయుధ దళాల పతాక దినోత ్సవం సందర్భంగా సాయుధ దళాల పతాక స్టీక్కర్స్ మరియు కార్ గ్లాగ్స్‌ను జేసి అవిష్కరించారు. ఈసందర ్భంగా జేసి మాట్లాడుతూ త్రిసాయుద దళాల సేవలు కీలకమని దేశ సేవలో వీరజవానుల సేవలు మరువలేమన్నారు. ప్రతి ఏడాది డిసెంబరు 7న దేశవ్యాప్తంగా సాయుధ దళాల పతాక దినోత ్సవం జరుపుకుంటామని తెలిపారు. ప్రతిఒక్కరు ప్రతే ్యక నిధికి విరివిగా విరాళాలు అందించాలన్నారు. సాయుధ దళాల కుటుంబాలను అదుకునేందుకు అధికారులు సిబ్బంది విరాళాలు అందించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా సైనిక్ వేల్ఫేర్ అధికారి రత్నరూత్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ సిద్దేశ్వరుని కార్తీక దీపోత్సవం

**హొళగుంద, డిసెంబరు 4, ప్రభాతవార్త**

మండల కేంద్రమైన హొళగుంద కొండ గుహలలో స్వయంభుగా వెలసిన శ్రీ సిద్దేశ్వర స్వామి కార్తీక దిపోత్సవ కార్యక్రమం సోమవారం అంగరంగ వైభవంగా అత్యంత భక్తిశ్రద్ధలతో జరిగింది. ఈ కార్యక్రమానికి హోసల్లి మఠం పీఠాధిపతులు ఆజాత శంభులింగ శివాచార్యులు ముఖ్యఅతిథిగా హాజరై కార్తీక దీపోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మిక కార ్యక్రమాల్లో ప్రతిఒక్కరు పాల్గొనాల్సిన అవసరం ఉందన్నారు. కార్తీకమాసంలో శివుడికి ఇష్టమైన మాసమని కార్తీకమాసంలో దీపోత్సవ కార్యక్రమంలో మహిళలు పాల్గొని దీపాలను వెలిగించడం పుణ్యకార్యమని ఆయన తెలిపారు. అనంతరం వివిధ రకాల అలంకరణలతో తీర్చిదిద్దిన దీపాలను భక్తులు, మహిళలు వెలిగించారు. ఈ కార్యక్రమంలో ఆలయ వంశపారంపర్య ధర్మకర్త, మాజీ సర్పంచ్ రాజా పంపన్నగౌడ్, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పెద్దఎత్తున పాల్గొని దీపోత్సవ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.



## సంక్షేమపాలన అందిస్తున్న ఘనత జగనన్నదే - పత్తికొండ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి



**వెల్దుర్తి, డిసెంబర్4, ప్రభాతవార్త :** రాష్ట్రంలో సంక్షేమ పాలన అందిస్తున్న ఘనత ఏపి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి(జగనన్న)కే దక్కుతుందని పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి అన్నారు. మండలంలోని చెరుకులపాడు గ్రామంలో సోమవారం వై ఏపి నీడ్స్ జగన్ కార్యక్రమానికి ఆమె హాజరయ్యారు. ఎమ్మెల్యే శ్రీదేవి, కంగాటి వాసంతమ్మకు వైఎస్ ఎంపిపి బత్తిన రాజేశ్వరి, సర్పంచ్ బోయ రాములమ్మ గజమాలతో సత్కరించి స్వాగతం పలికారు. ఎమ్మెల్యే పార్టీ జెండాను ఆవిష్కరించి మా నమ్మకం నువ్వే జగనన్న కరపత్రాలను, కిట్లను అందించారు. అదేవిధంగా పాడి రైతుల పశువులకు వర్తించే వైఎస్సార్ పశు భీమా పథకం కింద పాడి పశువులు మరణిస్తే నష్టపోయిన పశుపోషకులకు భీమా చెల్లింపు కార్డును ఎమ్మెల్యే శ్రీదేవి పాడిరైతులకు అందించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు కంగాటి వంశీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక సమరస్యను చాటేది వనభోజనాలు



**పగిడ్యాల, డిశంబరు 4, ప్రభాతవార్త :** సమాజంలోని రుగ్మతలను తొలగించి సోదరభావాన్ని ఐకమత్యాన్ని చాటుటకే కార్తీక వనభోజనాలు ఏర్పాటయ్యాయనీ విశ్వహిందూ పరిషత్తు రాష్ట్రఅధ్యక్షులు నందిరెడ్డి సాయిరెడ్డి ఉద్ఘాటించారు. కార్తీక సోమవారం సందర్భంగా పగిడ్యాలలోని శ్రీఉమామహేశ్వర స్వామి దేవస్థానం నందునిర్వహించిన కార్తీక వనభోజన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైప్రసంగించారు. ఈ కార్యక్రమంలో కంబగిరి పీఠాధిపతులు శ్రీరామ్మోహన్ స్వామి, తిరుమల తిరుపతి దేవస్థానం హిందూ ధర్మప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వెంకటరెడ్డి, లలితపీఠాధిపతులు మేడా సుబ్రమణ్యంస్వామి, అవదూత రామిరెడ్డి తాత సంస్థాన్ అధ్యక్షుడు రామచంద్రారెడ్డి, బిజెపినాయకులు చల్లా దామోదరరెడ్డి, వీరం నాగేశ్వరెడ్డి, వవిధదార్మిక సంస్థల ప్రముఖులు హాజరై కార్తీక మాస విశిష్టత గురించి వివరించారు. దశాబ్ధపు కాలం నుండి కార్తీక వన భోజన కార్యక్రమాలు కొనసాగిస్తూ ధార్మిక వ్యాప్తికి తోడ్పడుతున్న బొగ్గుల శివారెడ్డిని పలువురు ప్రశంసించారు. ఈకార ్య క్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## బంగారు గాజులు విరాళంగా అందజేత



**కౌతాళంరూరల్, డిసెంబర్04, ప్రభాతవార్త;** మండలంలోని ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన శ్రీ ఉరుకుంద ఈరన్నస్వామివారి ఆలయానికి కర్నూలుకు చెందిన భక్తులు సి.చక్రపాణి సోమవారం 39 గ్రాముల 400 మి.గ్రా. గల నాలుగు బంగారు గాజులను విరాళంగా అందజేశారు. భక్తుడిని దేవస్థానం తరపున సన్మానించి, తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ స్వామివారి ఆలయానికి బంగారు గాజులను అందించాలని మొక్కుకోవడం జరిగిందని, ఇందులో భాగంగానే అందజేసినట్లు చెప్పారు. మున్ముందు కూడా స్వామివారి ఆలయానికి తమవంతు సహాయ సహకారాలు అందజేస్తానని వారు తెలిపారు.

## ఈనెల 20వ తేదీ వరకు కాలువకు సాగునీరు అందించాలి

- ఎల్లెల్సీ కాలువ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌ని కలిసి వినతి పత్రం అందజేస్తున్న నాయకులు



**కౌతాళంరూరల్, డిసెంబర్04, ప్రభాతవార్త;**

ఈనెల 20వ తేదీ వరకు ఎల్లెల్సీ కాలువకు సాగునీరు అందించాలని ఎల్లెల్సీ నీటివాటా సభ్యులు సాయిబాబా, రైతులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఎల్లెల్సీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌ను కలిసి వారు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎల్లెల్సీ నీటివాటా సభ్యులు సాయిబాబా మాట్లాడుతూ తుంగభద్ర డ్యామ్ బోర్డు పరిధిలోని ఆంధ్రప్రదేశ రాష్ట్రంలో 1,53,000 ఎకరాల సాగుభూమి ఉందని, వీటికి తుంగబద్ర కాలువ నీరే ప్రధాన వనరు అని చెప్పారు. తుంగబద్ర కాలువ కింద సాగుభూమిలో మిరప, పత్తి పంటలు ఎకుకవగా పండిస్తున్నారన్నారు. ఈ యేడాది బోర్డు మీటింగ్‌లో కాలువలకు నవంబర్ 30వ తేదీ వరకు నీరు ఇవ్వాలని నిర్ణయించారని, అలాగాకుండా ఈనెల 20వ తేదీ వరకు నీరు అందించేలా చూడాలని వారు కోరారు. ప్రస్తుతం డ్యాం ప్రాంతంలో వర్షాలు కురవడంతో 4 టీఎంసీల నీరు రిజర్వాయర్‌లోకి వచ్చి చేరిందని, దీంతో రైతులకు ఇంకొన్ని రోజులు నీరు ఇవ్వడానికి అవకాశం ఉందన్నారు. ఈ దిశగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. అలాగే కాలువపై సీఆర్‌పీఎఫ్ బలగాలను రప్పించి నీటికి కాపలాగా ఉంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎల్లెల్సీ కాలువ రైతులు దస్తగిరి, ఈరన్న తదితరులు పాల్గొన్నారు.

## సాయుధ ధళాల అబివృద్ది కోసం విరాళాలు ఇవ్వండి




**నంద్యాల, డిశంబరు 4, ప్రభాతవార్తప్రతినిధి :** దేశంలో ప్రతి సంవత్సరము డిశంబరు 7వ తేదిన సాయుధ దళాల పతాక దినోత్సవాన్ని జరుపుకుంటుమని సాయుధ ధళాల సిబ్బంది అబి వృద్దికోసం పారిశ్రామిక వేత్తలు, వ్యాపార వేత్తలు విరివిరిగా విరా ళాలు ఇచ్చేందుకు ముందుకు రావాలని జిల్లా కలెక్టరు మనజీర జిలానీ కోరారు. సోమవారము అయన చాంబరులో ఈనెల 7వ తేది సాయుధ ధళాల పతాక దినోత్సవ సందర్బాన్ని పురస్కరించుకుని సాయుధ ధళాల పతాక దినోత్సవ స్టిక్కర్స్, ఫ్లాగ్స్‌ను సైనిక సంక్షేమ అదికారి యస్‌అర్ రత్నరూతతో కలిసి అవిస్కరించారు. ఈసందర్బముగా కలెక్టరు మాట్లాడుతూ సాయుధ ధళాల, సిబ్బంది అబివృద్ది కోసం విరాళాలు ఇచ్చేందుకు పారిశ్రామిక, వ్యాపారవేత్తలు ముందుకు రావాలని కోరారు. దేశంలో ప్రతి సంవత్సరము డిశంబరు 7వ తేదిన సాయుధ ధళాల, దినోత్సవము జరుపుకోవడము అనవాయితీ అన్నారు. అ రోజున సాయుద దలాల సిబ్బంది అబివృది కోసం బారత జాతీయ స్టిక్కర్స్ కార్ ఫ్లాగ్స్‌ను మరియు ఇతర వస్తువులను విక్రయించి నిదులు సేకరస్తామన్నారు. ఫ్లాగ్స్ డే సందర్బముగా సేకరించిన నిదులను యుద్దంలో మరణించిన వారి పునరావాసమునకు కూడ ఉపయోగిస్తామని చెప్పారు. ఈసందర్బముగా కలెక్టరు ప్రజలకు పతాక దినోత్సవ శుబాకాంక్షలు చెప్పారు.

## రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి తీవ్ర గాయాలు

**జూపాడుబంగ్లా, డిశంబర్ 4 ,ప్రభాతవార్త :** జూపాడుబంగ్లా మండలం మండ్లెం విద్యుత్ సబ్‌స్టేషన్ సమీపంలో సోమవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి తీవ్ర గాయాలైయాయి. కర్నూల్‌లోని స్వామిదాస్ ఫైనాన్స్‌లో పనిచేస్తున్న కర్నూలుకు చెందిన వీర, కనకయ్యకొట్టాలకు చెందిన రామాంజనేయులు ఆత్మకూరు నుండి మోటర్‌సైకిల్‌పై కర్నూలుకు వెళ్లుతుండగా. నందికొట్కూరు నుండి క్రిష్ణరావు పేటకు మోటర్‌సైకిల్‌పై వెళ్లుతున్న రమేష్ మండ్లెం విద్యుత్ సబ్‌స్టేషన్ దగ్గరకు రాగా ఎదురెదురు మోటర్ సైకిల్‌లు డీ కొన్నాయి. ఈ సంఘటనలో పై ముగ్గురికి తీవ్రగాయాలకు గురైయారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం 108 వాహనంలో నందికొట్కూరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఈ సంఘటన పై ఎస్ఐ మారుతీ శంకర్ రోడ్డు షేఫ్టి వాహనా పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు సంఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదానికి గురైన వారి వివరాలు సేకరించారు..

## పేదవాడికి గూడు కల్పించిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌దే



**చెట్నహళ్ళి(మంత్రాలయం), డిసెంబర్ 4, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని పేదవాడికి గూడు కల్పించిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌దే అని వైసిపి యువనేత వై.ప్రదీప్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని చెట్నహళ్ళి గ్రామానికి చెందిన శారదమ్మ, లక్ష్మణ్ణ దంపతులు ప్రభుత్వం మంజూరు చేసిన గృహాన్ని ఎంఎల్ఏ బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు ప్రారంభించారు. ముందుగా గ్రామానికి చెందిన వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ప్రదీప్‌రెడ్డికి బాణసంచా కాల్చుతూ ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం రిబ్బన్ కత్తిరి ంచి గృహాన్ని ప్రారంభించారు. అనంతరం నాయకులు ప్రదీప్‌రెడ్డిని గజమాలతో ఘనంగాసన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బెస్త ఆంజనేయులు, ఉప సర్పంచ్ వీరనాగప్ప, ఎంపిటిసి రామాంజినేయులు, మాజీ సర్పంచ్ అల్లింగప్ప నాయకులు తిక్కస్వామి, వెంకటేష్, దానియేలు, నాగేంద్ర, గోవిందు తదితరులు పాలొ్గన్నారు.

## స్పందన అర్జీలను గడువులోపు పరిష్కరించాలి

:- సబ్ కలెక్టర్ అభిషేక్‌కుమార్




**ఆదోని రూరల్, డిసెంబరు 4, ప్రభాతవార్త :** స్పందన అర్జీలను నాణ్యతగా గడువులోపు పరిష్కరించాలని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ అన్నారు. సోమవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం నందు స్పందనలో పాల్గొని డివిజన్‌లోని ఆయా మండలాల నుంచి ప్రజల నుండి వచ్చిన అర్జీలను స్వీకరించారు. ఈ సందర్బంగా సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ మాట్లాడుతూ మండలంలోని ఆయా శాఖల అధికారులకు సంబంధించిన సమస్యలను తెలియజేస్తూ సమస్యలు నిర్లక్ష్యం చేయకుండ ఎప్పటికప్పుడు గడువులోపు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ బియాండ్ ఎస్ఎల్ఏలోకి వెళ్లకుండ చూడాలన్నారు. అనంతరం ఆయా మండలాల నుండి వచ్చిన అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పరిపాలనాధికారి గోవింద్ సింగ్, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్‌సర్వేయర్ వేణు సూర్య, డిఎల్‌డిఓ నాగేశ్వరరావు, ఆర్టీసి డిపో మేనేజర్ మహమ్మద్ రఫీ, అసిస్టెంట్ బిసి వెల్ఫేర్ లక్ష్మీనారాయణ, ఆర్‌డబ్ల్యుఎస్ఏఈ చేతన్‌ప్రియ, ఉప తహశీల్దార్లు వలిభాష, కౌసర్‌భాను తదితరులున్నారు.

## క్షయవ్యాధిగ్రస్తుల ఆరోగ్యం మెరుగుపరిచేందుకు కృషి చేస్తా



**ఆదోనిటౌన్, డిసెంబర్04, ప్రభాతవార్త;** క్షయవ్యాధిగ్రస్తులు ఆరోగ్యం మెరుగుపరిచేందుకు కృషి చేస్తానని ప్రముఖ పారిశ్రామికవేత్త, దాత విట్టా రమేష్ పేర్కొన్నారు. ఆదోని పట్టణంలో ఆరు నెలల క్రితం పది మంది క్షయవ్యాధిగ్రస్తులను వ్యాపారవేత్త విట్టా రమేష్ దత్తత తీసుకున్నారు. పది మందికి ఒక్కొక్కరికీ ప్రతినెలా రూ.1000 విలువ చేసే పోషకాహారంతో పాటు మందులు అందించారు. డిసెంబర్‌తో మందులు, పోషకాహారం తిన్న వ్యాధిగ్రస్తులకు జబ్బు నయం కావడంతో సోమవారం స్థానిక ఆర్‌టీపీసీ సెంటర్‌లో సోమవారం సమావేశాన్ని ఏర్పాటు చేశారు. పది మంది వ్యాధిగ్రస్తులకు ఈనెల కోటాకు సంబంధించిన కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో విట్టా రమేష్, డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్‌సత్యవతి, డాక్టర్ షేకునసభాను, ఎంపీహెచ్ఎస్ బాబురాజు మాట్లాడారు. దాతల సహకారంతో క్షయవ్యాధిగ్రస్తులకు ఖరీదైన మందులు, పోషకాహారం అందించడం హర్షించదగ్గ విషయమని డాక్టర్ సత్యవతి తెలిపారు. డాక్టర్ల సలహాలు, సూచనలుపాటిస్తూ వరుస క్రమంలో మందులు వాడడం వల్ల జబ్బు నయమయ్యిందని, ఇది ఎంతో సంతోసించాల్సిన విషయమన్నారు. వ్యాధిగ్రస్తులకు దాతల సహకారం ఎంతో అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్ఎస్ లలితమ్మ, సిబ్బంది సుబ్బమ్మభాయి, వీరేష్, స్వరూప్‌రాజ్‌కుమార్, మనోరంజనిదేవి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు శ్రీశైలం పర్యటన రద్దు



**ఆత్మకూరు డిసెంబర్4, ప్రభా తవార్త:** రాష్ట్రంలో తుపాను ప్రారంభం కావడంతో తెలు గుదేశం పార్టీ జాతీయ అధ్య క్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పర్యట న నేడు రద్దు అయిన్నట్లు శ్రీశైలం నియోజకవర్గం మాజీ ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖ రరెడ్డి సోమవారం విలేకరులకు తెలియజేశారు. అక్రమ అవినీతి కేసులలో ఉండి జైలు నుంచి విడుదల అయిన తర్వాత వరుసగా రాష్ట్రంలో పుణ్యక్షేత్రాలు దర్శించుకుంటున్న చంద్రబాబునాయుడు నేడు శ్రీశైలంలో వెలసిన బ్రహ్మరాంభిక మల్లికార్జునస్వామీ ఆశీస్సుల కోసం తెలంగాణ రాష్ట్రంలోని బేగంపేట విమానాశ్రయం నుంచి సున్నిపెంట గ్రామంలో హెలిక్యాప్టర్‌లో చేరుకోవాల్సి ఉంది. అయితే వర్షబావ పరిస్థితుల వలన పర్యటన రద్దు అయిన్నట్లు తెలియజేశారు.